సాక్షి కరీంనగర్ | శుక్రవారం | మార్చి | 11 | 2011 | www.sakshi.com

# స్వజలధారలో భాగస్వాములు కండి



బెజ్జంకి, న్యూస్‌లైన్ : స్వజలధార పథకంలో ప్రజలు భాగస్వాములై సురక్షిత నీటిని పొందాలని జిల్లా నీటి, పారిశుద్ధ్య కమిటీ డీఆర్పీ రమేశ్ అన్నారు.మండలం లోని కల్లెపల్లిలో స్వజలధార గ్రామీణ నీటి సరఫరా పథకంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. రీడ్స్ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో గ్రామంలో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా నిరంతరం కొనసాగేందుకు సర్పంచుల అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కచ్చు రాజయ్య,రీడ్స్ సంస్థ సభ్యులు శ్రీనివాస్, రాజు, గ్రామ కార్యదర్శి శేఖర్, వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.